క్లుప్తంగా

డిజిటల్ బోధనకు కోనాపూర్ పాఠశాల ఎంపిక


పాఠశాలలో కంప్యూటర్లు

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ ఉన్నత పాఠశాల డిజిటల్ బోధనకు ఎంపికైనట్లు హెచ్‌ఎం చొడారపు రామ్‌ప్రసాద్ తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీతో ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా డిజిటల్ బోధన ఉంటుందన్నారు. కంప్యూటర్ ద్వారా ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రామ్‌లో తెలుగు, ఆంగ్లం, గణితం పాఠ్యాంశాలు నేర్చుకుంటారని వెల్లడించారు. విద్యార్థులకు సులభంగా అర్థమవడమే గాక, తక్కువ సమయంలో నాణ్యతతో కూడిన ఇంటరాక్టివ్ పాఠాలు నేర్చుకుంటారని అన్నారు.

హైదరాబాద్‌కు తరలిన లయన్స్ సభ్యులు


హైదరాబాద్‌కు తరలుతున్న సభ్యులు

ఆర్మూర్‌టౌన్: హైదరాబాద్‌లో నిర్వహించిన లయన్స్ ఎంపవర్ డిస్టిక్ కన్వెన్షన్‌కు ఆర్మూర్ నుంచి లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి డిస్టిక్ గవర్నర్ లయన్ నాగేశ్ పంపాటి అధ్యక్షతన కన్వెన్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యాక్రమంలో సభ్యులు పృథ్వీరాజ్, సంతోష్, జీవీ నర్సింహారెడ్డి, ద్యాగ ఉదయ్, విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

నీలాలో అర్ధరాత్రి తనిఖీ


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

రెంజల్ : ఇసుక, మొరం అక్రమ కట్టడికి తహసీల్దార్ శనివారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. మండలంలోని నీలా శివారు నుంచి అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తున్నట్లు అందిన ఫిర్యాదు మేరకు అర్ధరాత్రి రెంజల్ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ సిబ్బందితో కలిసి తనిఖీ చేపట్టారు. నీలా పెద్ద వాగుతో పాటు ఖజానా కుంటను సందర్శించారు. ఆదివారం తెల్లవారు జాము వరకు తనిఖీలు చేపట్టారు. అధికారులు వస్తున్న విషయం తెలుసుకున్న అక్రమార్కులు అప్రమత్తమయ్యారు.

బోరు బాగు చేయాలి

రుద్రూర్: మండల కేంద్రంలోని విఠలేశ్వర స్వామి ఆలయం, హన్మాన్ ఆలయం వద్ద ఉన్న బోరు బాగు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు. ఈనెల 11న విఠలేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం ఉన్నందున నీటి వసతి కల్పించాలలన్నారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని సభ్యులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ప్రమాదబీమా అందజేత


బాధిత కుటుంబ సభ్యులతో నాయకులు

మోర్తాడ్: మోర్తాడ్ మండలం ధర్మోర గ్రామానికి చెందిన పత్రి రాజేశ్వర్ బతుకుదెరువు నిమిత్తం ఖతార్ దేశానికి వెళ్లాడు. అక్కడి తెలంగాణ గల్ఫ్ సమితి కార్మిక సంఘం వారు ఐసీబీఎఫ్ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చేయించారు. ఇటీవల అతను మృతి చెందడంతో బాధిత కుటుంబానికి బీమా చెక్కు మంజూరైంది. రూ.23లక్షల80వేల ఇండియా నగదును బీమా కంపెనీ వారు మృతుడి భార్య అకౌంట్‌లో జమ చేసినట్లు గల్ఫ్ జేఏసీ ఉద్యమ నాయకులు తెలిపారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన బాధిత కుటుంబానికి మంజూరైన బీమా డబ్బు ఎంతో ఉపయోగపడనుంది. గల్ఫ్‌లో మృతిచెందిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ. ఐదు లక్షల నగదుతో పాటు వికలాంగురాలైన మృతుడి కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ గ్రామస్తులు ఈరవత్రి అనిల్‌కు ఫోన్ చేసి కోరారు. స్పందించిన ఆయన బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపా రు. గల్ఫ్ జేఏసీ ఉద్యమ నాయకులు చెన్నమనేని శ్రీనివాసరావు, గుగ్గిల్ల రవి గౌడ్, సుందరగిరి శంకర్ గౌడ్, కారం మారుతి పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల అందజేత

రుద్రూర్: పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం సామాజిక సేవాకర్త హకీమ్ పేద ముస్లిములకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం పదోతరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించిన మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో రాములు, ఎజాజ్ ఖాన్, హబీబ్, పాషా, నాజీర్ ఖాన్ పాల్గొన్నారు.

● భవనం కరువు..

చెట్ల కిందే సమావేశాలు

- మహిళా సంఘ భవనంలో ఎంపీడీవో కార్యాలయం
- ఆలయాలు, జీపీ భవనాల్లో ఇబ్బందులు పడుతూ సమావేశాలు


మహిళా సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మండల పరిషత్ కార్యాలయం


భవనం లేక పోవడంతో మల్లన్న ఆలయంలో సమావేశం ఏర్పాటు చేసుకున్న మహిళా సంఘాల సభ్యులు

పెర్కిట్ : ఆలూర్ మండల కేంద్రంలో మహిళా సంఘ భవనాన్ని మండల పరిషత్ కార్యాలయానికి కేటాయించడంతో మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఆలూర్ మండల కేంద్రంలో మూడు గ్రామ సంఘాలు, 131 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు పదేళ్ల క్రితం భవనం నిర్మించారు. కొన్ని రోజులు నూతన భవనంలో సమావేశాలు నిర్వహించారు. రోజులు గడుస్తున్నా కొద్ది భవనం మరమ్మతులకు గురైంది. దీంతో మరమ్మతులు చేయించుకోలేక పోవడంతో మహిళా సంఘం భవనం మరుగున పడింది. అలాగే మహిళా సంఘాల సభ్యులు రైతు వేదిక భవనంలో సమావేశాలు నిర్వహించుకోవడం ప్రారంభించారు. కాగా రెండున్నరేళ్ల క్రితం ఆలూర్ నూతన మండలంగా ఏర్పాటైంది. నూతన మండలంగా ఏర్పాటై రెండున్నరేళ్లు గడుస్తున్నా మండల పరిషత్ కార్యాలయం ఏర్పాటు చేయక పోవడంతో ఆర్మూర్‌కు వెళ్లాల్సి వస్తోందని ఆలూర్‌తో పాటు దేగాం, మచ్చర్ల, మిర్దాపల్లి, గగ్గపల్లి గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ మండల కేంద్రంలో కార్యాలయాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

దీంతో వీడీసీ సహకారంతో మహిళా సంఘ భవనానికి మరమ్మతులు చేయించి మండల పరిషత్ కార్యాలయానికి కేటాయించారు. మహిళా సంఘ భవనాన్ని మండల పరిషత్ కార్యాలయానికి కేటాయించడంతో మహిళల నుంచి వ్యతిరేకత చోటు చేసుకుంది. భవనం లేక పోవడంతో మండల కేంద్రంలోని మల్లన్న ఆలయ ఆవరణలో చెట్ల కింద సమావేశాలు నిర్వహించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే గ్రామ పంచాయతీ భవనం, రైతు వేదిక భవనంలో సమావేశాలు నిర్వహించుకుంటూ వెల్లదీస్తున్నారు. సమావేశాల నిర్వహణకు పక్కా భవనాన్ని నిర్మించి ఇవ్వాలని మహిళా డిమాండ్ చేస్తున్నారు.

భవనాన్ని కేటాయించాలి



మహిళా సంఘ భవనాన్ని మండల పరిషత్ కార్యాలయానికి కేటాయించడంతో సమావేశాల నిర్వహణ ఇబ్బందిగా మారింది. జీపీ, ఆలయ ఆవరణ, రైతు వేదిక భవనంలో నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తమకు పక్కా భవనాన్ని నిర్మించి ఇవ్వాలి.

– బండారి శోభారాణి, అధ్యక్షురాలు, గ్రామ మహిళా సంఘం, ఆలూర్

జీపీ భవనాన్ని ఉపయోగించుకోవచ్చు

మహిళా సంఘాలు సమావేశాల నిర్వహణకు గ్రామ పంచాయతీ భవనాన్ని ఉపయోగించుకోవచ్చు. కొన్నేళ్లుగా మరుగున పడిఉన్న మహిళా సంఘ భవనాన్ని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరమ్మతులు చేయించి మండల పరిషత్ కార్యాలయానికి కేటాయించాం.

– సాయిరాం, ఎంపీడీవో, ఆర్మూర్

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి


ఎంపీ అర్వింద్‌తో కల్లెడి గ్రామస్తులు

మాక్లూర్: మండలంలోని కల్లెడి గ్రామంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ గ్రామస్తులు ఆదివారం ఎంపీ అర్వింద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలో బస్టాండ్, మహాలక్ష్మి ఆలయ నిర్మాణం, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఐ మాస్ట్ లైట్లఏర్పాటుకు నిధులు, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీని కోరారు. స్పందించిన ఎంపీ నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినట్టు బీజేపీ ఆలూర్ మండల అధ్యక్షుడు సూర శ్రీకాంత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు ప్రళయ్‌తేజ్ తెలిపారు.

నిత్యజీవితంలో యోగా తప్పనిసరి


మాట్లాడుతున్న డాక్టర్ మల్లీశ్వరి

మాక్లూర్: ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో వ్యాయామం తప్పనిసరి అని డాక్టర్ మల్లీశ్వరి అన్నారు. ఆదివారం మండలంలోని దాస్‌నగర్ వద్ద ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వోబీజీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాత్రిక వెంకటేశ్వర్‌రావు, వైద్యులు కీర్తి, రమ్య, అధ్యాపకులు సరిత, కె రజిత, లావణ్య, పి ప్రియాంక, జి రేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

ధ్వజస్తంభం ఆరోహణ ఉత్సవం



పెర్కిట్: మామిడిపల్లిలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శిలా ధ్వజ స్తంభ ఆరోహణ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా ఆదివారం పూర్ణాహుతి, యజ్ఞం, హోమం చేపట్టారు. మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



బాల్కొండ: మండలంలోని వన్నెల్(బి)లో ఉన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేతంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తులాభారం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయంలో హంపీ పీఠాధిపతి పూజలు



నందిపేట్: మండల కేంద్రంలోని సాంబయ్య ఆలయంలో ఆదివారం హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ చేశారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు

హనుమాన్ ఆలయంలో..

రుద్రూర్: మండలంలోని మల్లయ్యగుట్ట వద్ద ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ దీక్షాపరులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనలు, సంకీర్తనలు, ఆంజనేయ స్వామి నామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

రుద్రూర్: మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణీ సహిత విఠలేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చిదుర వీరేశం, గెంటిల సాయిలు, ఆలయ అర్చకుడు రామశర్మ తెలిపారు. పురాతన ఆలయం జీర్ణోద్ధరణ కాగా రెండేళ్ల క్రితం నాటి స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారం, దేవాదాయ శాఖ నిధులు, గ్రామస్తులు, దాతల విరాళాలు సుమారు రూ. 50లక్షలతో ఆలయాన్ని పునఃనిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉదయం గణపతి గౌరి పూజ, అఖండ దీపారాధన, గోపూజ, కుంభాభిషేకం, మండపారాధన, శ్రీ రుక్మిణి పాండురంగ కల్యాణం, మహా అన్నదానం, పలు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి


పోతంగల్‌లో సమ్మె చేస్తున్న నాయకులు


అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రుద్రూర్: ఎస్సీలను ఏబీసీడీలుగా వర్గీకరించి చట్టబద్ధత కల్పించాలని పోతంగల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యాదవరావు ఆధ్వర్యంలో ఆదివారం నిరవధిక నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గఇన్‌చార్జి సోంపూర్‌పోచిరాం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వర కు దీక్షలు కొనసాగుతాయన్నారు. నాయకులు ఈరయ్య, సాయిలు, సంగయ్య, లాలయ్య, వెంకటి, బాలయ్య, గంగారాం పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మైలారాం బాలు అ న్నారు. నాయకులు చెవూ రి శ్యామ్, మైలారం రాము, నుతుపల్లి సంతోష్, మంగళారం రవి, రాజ గంగారాం పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. ఆర్మూర్ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఆదివారం టీజీఏఎన్‌బీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ కోసం రూపొందించిన గోడ ప్రతులను ఏసీపీ ఆవిష్కరించారు. ఆర్మూర్ డివిజన్‌లో గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీస్ శాఖ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

బాల్కొండ: ముప్కాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం స్థానిక భూదేవి ఇండోర్ స్టేడియంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొమ్ముల శ్రీనివాస్, అధ్యక్షుడిగా అనికేశి గంగారాజు, కార్యదర్శిగా గంగుల నవీన్, కోశాధికారిగా చిలుక వినోద్, సహాయ కార్యదర్శిగా ఓజ గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా జక్కుల ప్రవీణ్, పాల్ద వంశీలు ఎన్నికయ్యారు.

పదోతరగతి విద్యార్థుల ఇళ్ల సందర్శన


విద్యార్థిని ఇంటి ఎదుట హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

వేల్పూర్: వేల్పూర్ మండలం కుకునూర్ హైస్కూలులో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధమవుతున్నారో ఉపాధ్యాయులు ఆదివారం రాత్రి వారి ఇళ్లకు వెళ్లి పరిశీలించారు. పాఠశాలలో పదోతరగతి చదువుతన్న 31 మంది విద్యార్థులను హెచ్‌ఎం హరిచరణ్ ఏడు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూపునకు ఒక ఉపాధ్యాయుడిని ఇన్‌చార్జిగా నియమించారు. ప్రతిరోజు ఉదయం 5 గంటలకు విద్యార్థులకు ఫోన్లు చేసి నిద్రలేపి చదువుకునేలా ప్రోత్సహించడం చేస్తున్నారు. రాత్రి ఏడు నుంచి పది గంటల వరకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటింటికి వెళ్లి వారి తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలు ఏ విధంగా చదువుతున్నారో అడిగి తెలుసుకుంటున్నారు. పబ్లిక్ పరీక్షలు ముగిసే వరకు విద్యార్థులు సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా తమ పాఠశాల ఉపాధ్యాయబృందం పనిచేస్తోందని హెచ్‌ఎం పేర్కొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆహ్వానం


ఆహ్వానపత్రికను అందజేస్తున్న గ్రామస్తులు

పెర్కిట్: రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ మాక్లూర్ మండలం గుంజిలి గ్రామస్తులు ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అంకాపూర్‌లో ఆదివారం అందజేశారు. మాక్లూర్ మండలం గుంజిలిలో ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 3 వరకు విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాయలకు ఘన నివాళులు


మామిడిపల్లిలో రాయల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు


రెంజల్: బోర్గాంలో..


నందిపేటలో..

పెర్కిట్/ రెంజల్/ నందిపేట్: మామిడిపల్లిలోని గ్రామికనగర్‌లో సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ స్మారక సభను పార్టీ నాయకులు ఆదివారం నిర్వహించారు. పార్టీ నాయకులు రాయల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు, సూర్య శివాజీ, సూరిబాబు, రవి, ప్రిన్స్, రంజిత్, హుస్సేన్, వర్దారెడ్డి, అలీమ్, భాష, మహమ్మదీ, రాహుల్, కళ్యాణ్, పవన్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు. రెంజల్ మండలంలోని బోర్గాంలో రాయల వర్ధంతి నిర్వహించారు. మండల ప్రతినిధులు పుట్టి నాగన్న, పార్వతి రా జేశ్వర్, ఒడ్డెన్న, నసీర్, పెద్దులు, సంతోష్, పోశెట్టి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. నందిపేట మండల కేంద్రంలో రాయల వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అబ్దుల్, దేవన్న, నజీర్, శీను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడు అశోక్‌కు సన్మానం


అశోక్‌ను సన్మానిస్తున్న అధికారులు

వేల్పూర్: మండల కేంద్రానికి చెందిన మారథాన్ క్రీడాకారుడు గుగ్గిలం అశోక్‌ను ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా నిర్వహించిన శాలివాహన విశిష్ట ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. కామరెడ్డిలో రవాణాశాఖ హోంగార్డుగా పనిచేస్తున్న అశోక్ పదేళ్లకు పైగా మారథాన్ పోటీల్లో పాల్గొంటున్నాడు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు ఢిల్లీ, ముంబాయి వంటి అనేక పట్టణాల్లో నిర్వహించిన ఓపెన్ కాంపిటేషన్ 100, 400, 1500 మీటర్ల మారథాన్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎన్నో పథకాలు సాధించాడు. దీంతో అతనిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తించి, ఏసీబీ డీజీపీ, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జె పూర్ణచంద్రరావు చేతుల మీదుగా సన్మానించారు. అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపు రైతాంగ సమస్యలపై ధర్నా


సమావేశంలో మాట్లాడుతున్న వేల్పూర్ భూమయ్య

మాక్లూర్: రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ నెల 11న ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బోర్గాం(కె) గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున నిర్వహించే ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేశెట్టి సాయిరెడ్డి, అగ్గు చిన్నయ్య, కె గోపాల్, బి సాయిలు, ర్యాపని గంగాధర్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	రాక్షస(తెలుగు)-1.45 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.20. 10.10 నారి(ది ఉమెన్)(తెలుగు)-7.35
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(తెలుగు)-10.15, సివంగి(తెలుగు)-1.30, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్(తెలుగు)-4.10, 7.20, 10.30
స్క్రీన్-3-	ఛావా(తెలుగు)-10.00, 4.20, కింగ్స్టన్(తెలుగు)-1.20,7.40, 10.40
స్క్రీన్-4	ఛావా(తెలుగు)-12.20, 7.00, ఛావా(హిందీ)-3.40, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)-11.00,4.40,10.30 ఛావా(హిందీ)-1.45, 7.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-1.30, 7.30 నారి(తెలుగు)-4.40 రా.. రాజా(తెలుగు)-10.30
స్క్రీన్-3	జిగేల్(తెలుగు)-11.00 కింగ్స్టన్(తెలుగు)-1.30, 7.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-10.00 కింగ్స్టన్(తెలుగు)-1.20, 7.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.20, 10.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-10.15 ఛావా(హిందీ)-1.30, 10.50 సివంగి(తెలుగు)-4.50 ఛావా(తెలుగు)-7.30
స్క్రీన్-3	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.25 ఛావా(తెలుగు)-1.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-4.55, 7.50 కింగ్స్టన్(తెలుగు)-10.45
స్క్రీన్ -4	నారి(తెలుగు)-10.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-1.10 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.05, 10.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20
లలితామహల్	సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు
దేవి	మజాకా(తెలుగు)
నటరాజ్	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్
విజయ్	ఛావా (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,800	వెండి(కిలో)	1,01,200
22 క్యారెట్స్	81,400		

– నిజామాబాద్ బిజినెస్

09బిఎల్‌కె78 అశోక్‌ను సన్మాని
స్తున్న అధికారులు